
www.prajasakti.com

ప్రజాశక్తి

4 ఆదివారం ఫిబ్రవరి 2024





విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి ఉలవపాడు : ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల్లో భాగంగా జిల్లా స్థాయిలో బాలికల కబడ్డీ పోటీల్లో మండలంలోని కరేడు ప్రభుత్వం ఉన్నత పాఠశాలకు చెందిన బాలికల్లు విజయ దుందుభీ మోగించి ప్రథమ స్థానంలో నిలిచినట్లు మండల విద్యాశాఖ అధికారి పివి రమణ తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన బాలికల జట్టుకు 60 వేల రూపాయల నగదు చెక్కును అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాలికల జట్టును అభినందించారు. రెండో బహుమతి రూ30, 000 సాధించారు. కరేడు బాలికల కబడ్డీ జట్టుకు ఎంపిడిఒ విజయ, ఇఒపిఆర్‌డి చెంచమ్మ అభినందించారు.



జగన్‌పై 'వేమిరెడ్డి' అసంతృప్తి..!

◆నెల్లూరు టికెట్ విషయంలో అసహనం

◆వైసిపి నేతలు, కార్యకర్తలకు దూరం

◆ఎంపిగా పోటీచేస్తారా లేదా అనుమానం

◆వేమిరెడ్డి విషయంపై అధిష్టానం ఆరా

రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆపార్టీ అధినేత, అధిష్టానంపై అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. నెల్లూరు నగర టికెట్ విషయంలో కనీసం సమాచారం ఇవ్వకుండా, ఏక పక్షంగా నిర్ణయం తీసుకున్నారనే విషయంపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. శనివారం ఢిల్లీ నుంచి నెల్లూరు వచ్చిన ఆయన వైసిపి నేతలు, కార్యకర్తలకు దూరంగా ఉండినట్లు తెలిసింది. ఫోన్‌లోనూ ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్నానని చెప్పి గత కొద్దిరోజులుగా సీరియస్‌గా తిరుగుతోన్న ఆయన ఒక్కసారిగా మౌనం పాటించడంతో ఆపార్టీలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎంపిగా పోటీ చేస్తారా లేదా అనే అను మానం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. వేమిరెడ్డి అంశంపై అధిష్టానం ఆరా తీసినట్లు తెలిసింది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాలో ఒక్కసారిగా వైసిపిలో తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అభ్యర్థుల విషయంలో రోజుకో నిర్ణయం ఆపార్టీ నేతలు, కార్యకర్తలకు కునుకు పట్టనివ్వనీయడం లేదు. నిన్నటి వరకు ఉదయగిరి, నెల్లూరుసిటీ, కావలి అభ్యర్థులపై వ్యతిరేకత ఉందని, అభ్యర్థులను మార్చాలని ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పట్టుపట్టినట్లు ప్రచారం సాగింది. కొద్దిరోజులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. గత నెల 2న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేమిరెడ్డితో ప్రత్యేకంగా భేటి అయ్యారు. నెల్లూరు పార్లమెంట్ నుంచి పోటీ చేయాలని చెప్పడంతో ఆయన అంగీకరించి, తానే పోటీ చేస్తానని ప్రకటించారు. అప్పటి నుంచి జిల్లా వ్యాపితంగా విస్తృతంగా తిరుగుతున్నారు. పార్టీ నేతల మధ్య ఉన్న విభేదాలను చక్కబెట్టుకుంటున్నారు. ఉదయగిరిలో నెలకొన్న విభేదాలను అక్కడ నేతలతో మాట్లాడి సర్దుబాటు చేశారు. సిటీ అభ్యర్థిని తానేనని ప్రకటన చేసిన పి. అనిల్‌కు మార్‌యాదవ్‌ను ఊహించని విధంగా నరసరావుపేట ఎంపి అభ్యర్థిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. నెల్లూరు నగరంలో సమస్య సర్దు బాటు అయిందని, కొత్త అభ్యర్థి రంగంలో ఉంటారని అందరూ భావించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి పేర్లు ముందు కొచ్చాయి. నెల్లూరు అభ్యర్థి ఎవరుంటారనే ప్రచారం సాగుతుండగా, శుక్రవారం రాత్రి డిప్యూటీ మేయర్ ఎండి ఖలీల్ పేరును ప్రకటించారు. అనిల్‌కుమార్ స్వయంగా సిఎం వద్దకు ఆయనను తీసుకెళ్లి ప్రకటన చేయించారు. ఒక్కసారిగా వైసిపిలో అఘాతం ఏర్పడింది. అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరుసిటీ తన నుంచి మరొకరి చేతికి వెళ్లకుండా తన ముఖ్య అనుచరుడును ఎంపిక చేసుకున్నారని, పరోక్షంగా అనిల్‌కుమారే అభ్యర్థి అని ప్రచారం సాగుతోంది..

'వేమిరెడ్డి' అసంతృప్తి

వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. నెల్లూరు సిటీ అభ్యర్థి విషయంలో అధినేత కనీసం మాట చెప్పకుండా, ఏకపక్షంగా నిర్ణయం తీసు కున్నారని ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఎంపి అభ్యర్థిగా పోటీచేయడానికి తనకు ఇష్టం లేకపోయినా జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో పోటీకి సిద్ధపడ్డానని, అలాంటప్పుడు తనకు కనీసం గౌరవం ఇవ్వలేదనే ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అనిల్‌కుమార్ నరసారావుపేట ఎంపిగా పోటీ చేస్తున్నా నెల్లూరులో పోటీచేస్తున్నా తమ మాట పరిగణంలోకి తీసుకోలేదని ఆవేదనతో ఉన్నట్లు తెలుస్తోంది. అభ్యర్థి ప్రకటనప్పటి నుంచి ఆయన పార్టీ నేతలకు దూరంగా ఉన్నట్లు సమాచారం. శనివారం ఉదయం ఢిల్లీ నుంచి నెల్లూరు వచ్చిన ఆయన పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎవరితో మాట్లాకుండా మౌనంగా ఉండిపోయినట్లు తెలిసింది. పార్టీ కార్యక్రమాలను రద్దు చేసుకొని, ఎవరికి అపా యింట్‌మెంట్ ఇవ్వకుండా ఇంట్లోనే ఉన్నట్లు సమాచారం. ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తారా, లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయి. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అసంతృప్తిగా ఉన్న విషయం తెలుసుకున్న వైసిపి అధిష్టానం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఎలాంటి పరిస్థి తులకు దారి తీస్తాయోననే నేతలు, కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పిలిచి మాట్లాడుతారా, ఏలా సర్దుబాటుచేస్తారో చూడాలి.



వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి

కంటైనర్ టెర్మినల్ తరలిస్తే

ఉపాధి అవకాశాలకు గండి..!

సిఐటియు జిల్లా కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు : కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్‌ను మూసివేస్తే పోర్టును ఆధారంగా చేసుకొని సాగుతున్న ఎగుమతులు, దిగుమతులు, దీనికి సంబంధించిన రవాణా అంతా నిలిచి పోతాయని, అందువల్ల జిల్లాకే కాకుండా రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి, కార్మికులకు ఉపాధి గండికొట్టేయడం అవుతుందని సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి ఎం. మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ మూసివేస్తున్నట్లు ఇటీవల ప్రకటనలు వస్తున్నాయన్నారు. పోర్టును ఆధారంగా చేసుకొని కొనసాగుతున్న వ్యాపారాలు మూసి వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అదే జరిగితే వాటిపై ఆధారపడి జీవనం సాగి స్తున్న కార్మికులు, రైతులు ఆర్థికంగా దెబ్బతింటారన్నారు. కంటైనర్ టెర్మినల్ ఆధారంగా చేసుకొని స్థాపించిన పరిశ్రమలు ఉపాధి పొందుతున్న ఏజెంట్లు మూతపడిపోతాయన్నారు. నిరుద్యోగ సమస్య అధికమౌతుందని, ఇప్పటికే కొన్ని మూత పడ్డాయన్నారు. పోర్టు సిఇఒ జిజెరావు విడుదల చేసిన ప్రకటనను అనుసరించి కంటైనర్ టర్మినల్‌లో పనిచేస్తున్న సుమారు 12 వేల మంది కార్మికుల సంఖ్య 5వేలకు తగ్గిపోయిందన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రకటించినట్లు పోర్టులో కంటైనర్ టర్మినల్‌కు సంబంధించిన బెర్తు అక్కడే ఉంటుందని, పనులు నిలిపివేయడంతో ఎగుమతులు, దిగుమతులు అనేవి ఉండవన్నారు. ఎగుమతులు, దిగుమతులు ఫిబ్రవరి 1వ తేది నుంచి ఈ ప్రాంతంలో నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే సర్కులర్ విడుదల చేశారన్నారు. క్రిష్ణపట్నం పోర్టు అధాని యాజమాన్యం దేశంలో ఉన్న 14 నౌకాశ్రయాలను తన గుప్పేట్లో పెట్టుకుందిని, దానికి ఎపి సెజ్ అని నామకరణం చేసుకొని (అధాని పోర్టు సెజ్) ఒకొక్క పోర్టుకు ఒకొక్క ఐటెమ్‌ను కేటాయించిందన్నారు. అందులో భాగంగా క్రిష్ణపట్నం పోర్టులో భల్క్ కార్గ్నో పేరుతో వ్యాపారం సాగించాలని నిర్ణయించిందన్నారు. భల్క్ కార్గ్నో అంటే బొగ్గు, ఐరన్ ఓర్, పామాయిల్ కి సంబంధించిన ఎగుమతులకు, దిగుమతులకు మాత్రమే జరుగుతాయన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ముత్తుకూరు ప్రాంతంలోని క్రిష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ మరో ప్రాంతానికి తరలించడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందన్నారు. సిఐటియు నాయకులు గోగులు శ్రీనివాసులు మాట్లాడుతూ కంటైనర్ టర్మినల్ తరలిం చడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందని, ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. ఈ కంటైనర్ టర్మినల్ తరలించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి అన్ని రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు కలిసి పోరాటం చేస్తామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, నాయకులు గడ్డం అంకయ్య ఉన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

దయనీయ స్థితిలో రైతాంగం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆదాయం రెట్టింపు చేసే విధంగా చట్టాలను రూపొందిస్తామని, రైతు రాజ్యాన్ని నిర్మిస్తామని ఆర్భాటంగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించి రైతాంగ, వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని సంఘమిత్ర ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఫౌండర్ కోడూరు రవీంద్రరెడ్డి విమర్శించారు. శనివారం సంఘమిత్ర ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల రైతుల పరిస్థితి దయనీంగా ఉందన్నారు. కార్పొరేట్ సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న వ్యాపారాలకు లాభం చేకూరే విధంగా నిర్ణయాలు ఉంటున్నాయన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించడంలో ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తున్నాయన్నారు. బియ్యం ధరలు పెరిగిన సమయంలో ఎగుమతులు నిషేధం విధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో ధరలు పడిపోయే విధమైన నిర్ణయాలు తీసుకోని రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నాయన్నారు. పంటలకు గిట్టు బాటు ధరలు లేకుండా చేసి పరోక్షంగా రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటలకు బహిరంగ మార్కెట్‌లో గిట్టుబాటు ధరను ప్రభుత్వాలు కల్పిస్తే రైతు భరోసా, రైతు నేస్తాం, రైతు బంధు వంటి పథఖాలు అమలు చేయాల్సిన అవసరం లేదన్నారు.సభ్యులు బి.వెంకటేశ్వరరెడ్డి, ఈ. కోటేశ్వరరెడ్డి, ఈ.చంద్రయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శనివారం రవాణా, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పెట్టుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కందుకూరు రూరల్ పోలీస్టేషన్ నుంచి పోస్టాఫీస్ సెంటర్, గవర్న మెంట్ హాస్పిటల్ మీదుగా రూరల్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కావలి ప్రాంతీయ రవాణా శాఖాధికారి వై సుధాకర్ రెడ్డి మాట్లాడారు. ప్రతి సంవత్సరం మోటార్ బైక్ ఆక్సిడెంట్స్ వల్ల దాదాపు 500 మంది చనిపోతున్నారన్నారు. బైక్ నడిపేటప్పుడు సరిగా ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్లు ధరించాలని తెలిపారు. కందుకూరు ఎంవి ఐ ఎస్ కె . ఎండి. రఫీ మాట్లాడుతూ ఏదైనా సందర్భంలో ప్రమాదం జరిగినపుడు ప్రతి ఒక్క పౌరుడు తమ యొక్క భాద్యతగా స్పందించి వారికి ప్రథమ చికిత్స అందేవిధంగా చూడాలన్నారు. కందుకూరు రూరల్ ఎస్.ఐ పి. నరేష్ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయరాదన్నారు. కందుకూరు రూరల్ ఎ.ఎస్.ఐ కె. శ్రీనివాసులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



'రెబ్బవరపు' నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మండలం కొండికందుకూరులో టిడిపి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి తండ్రి రాఘవులు ఇటీవల మృతి చెందారు. శనివారం కోండికందుకూరులో జరిగిన రాఘవులు దశదినకర్మకు టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజర య్యారు. రాఘవులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, నాయకులు వి రవిచంద్ర, గొంది నరసింగరావు, సవిడిబోయిన వెంకటకష్ణ, బి శిఖామణి ఉన్నారు.

60 మందికి కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో 2వ బ్యాచ్‌కు ఇటీవల శిక్షణ పూర్తయింది. శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది మహిళలకు సర్టిఫికెట్లతోపాటు, ఉచితంగా కుట్టు మిషన్లు అందించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు , ఎంఎల్‌సి పి అశోక్ బాబు హాజరై కుట్టుమిషన్లను అందజేశారు. నాయకులు మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుచేసిన ఇంటూరి నాగేశ్వరరావును అభి నందించారు. మంగళగిరిలో నారా లోకేష్ నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం స్ఫూర్తితో కందుకూరులో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పేద, మధ్యతరగతి కుటుం బాలలోని మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా ఉచితంగా మిషన్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు ఉన్నారు.



పిటిపి కార్మికుడు శ్రీను మృతి

సిఐటియు నాయకుల నివాళి

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు మండలం కరేడు ర్యాంపు లోని పిటిపి ఫ్యాక్టరీలో గత 20ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికుడు మర్రిబోయిన శ్రీను (54) క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతూ వారి స్వగృహంలో శనివారం మృతిచెందారు. మర్రిబోయిన శ్రీను మృతికి సంతాప సూచికంగా ఫ్యాక్టరీలో డ్యూటీని కార్మికులు ఆపారు. కార్మికులందరూ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన మతదేహాన్ని సందర్శించిన వారిలో పి టి పి స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు జివిబి కుమార్, యూనియన్ కార్యదర్శి సవరం శ్రీనువాసులు, ఆఫీస్ బేరర్లు గంజి. శ్రీనువాసులు,చిలకా శ్రీనువాసులు, కె మహేష్, ఉమ్మడిప్రోలు వెంకట సుబ్బయ్యతో పాటు పురుష, మహిళా కార్మికులు పాల్గొన్నారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎం శ్రీనుకు రావాల్సిన బెనిఫిట్స్‌ను యూనియన్ తరపున పోరాడి ఇప్పిస్తామని సిఐటియు ప్రకాశం, నెల్లూరు జిల్లాల కార్యదర్శులు జి. శ్రీనువాసులు, జి వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



మర్రిబోయిన శ్రీను (ఫైల్)

'ఒపిఎస్'ను పునరుద్ధరించాలి : యుటిఎఫ్

'ఓట్ ఫర్ ఒపిఎస్' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానం అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశల వారి పోరాటంలో భాగంగా 'ఓట్ ఫర్ ఓపిఎస్' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ . నవ కోటేశ్వరరావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఓట్‌ఫర్ ఓపిఎస్ పోస్టర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తత ప్రచారం చేయాలని నిర్ణయించామన్నారు. వైసిపి అధికారంలోకి రావడం కోసం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తానని వాగ్దానం చేసిందన్నారు. చేసిన వాగ్ధానాన్ని విస్మరించి జి.పి.ఎస్ అనే కొత్త పద్ధతిని తీసు కొచ్చి ఒదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు జిపిఎస్ ఎంత మాత్రం ఉపయోగకరం కాదన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి శేషులు జీ.వి చలపతి శర్మ,జిల్లా కోశాధికారి మురళీధర్ రావు జిల్లా కార్యదర్శులు కె. నాగిరెడ్డి, ఈ. బాల రాగయ్య,ఎస్‌కె. ఖాజావలి, రాష్ట్ర కౌన్సిలర్ ఆర్. సీనయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. శ్రీనివాసులు,ఎస్‌కె. రియాజ్ అహ్మద్, మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, పార్వతీశం ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సాగు నీరు విడుదల కోరుతూ

ఇరిగేషన్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి -పొదలకూరు : రెండు రోజుల్లో వరి సాగుకు నీరు ఇవ్వకుంటే మండలంలోని రైతులతో కలసి ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, రైతు సంఘం నాయకుడు కోడూరు భాస్కర్ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయాన్ని శనివారం టిడిపి నాయకులు ముట్టడించి ఆందోళన చేపట్టారు. అనంతరం నీటి పారదలశాఖ, ఇరిగేషన్ అధికారులను కలిసి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మంత్రి కాకాణి తన సొంత మండలం రైతులకు మొదటి పంట వరి పండిందేందుకు సకాలంలో నీరు ఇవ్వక రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారన్నారు. రెండు రోజుల్లో సోమశిల దక్షణ కాలువకు అదే విధంగా కండలేరు ఎడమగట్టు కాలువకు నీరు విడుదల చేయకుంటే నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన ఉధతం చేస్తామని హెచ్చరించారు. కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, సుధాకర్ రెడ్డి, పల్లారపు కష్ణ యాదవ్, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, షేక్ జమీర్ భాష, వేంపులూరు రామకష్ణ, రవీంద్ర నాయుడు, కండే సురేష్ యాదవ్, మల్లినేని వెంకటేశ్వర్లు నాయుడు, అలుపూరు శ్రీనివాసులు, దేవినేని సుబ్బా నాయుడు ఉన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

విఆర్‌ఎలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు :గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్‌ఎ)కు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం గౌరవాధ్యక్షులు కే. పెంచల నరసయ్య, జిల్లా కార్యదర్శి వి భాస్కర్ డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేమ్స్ గార్డెన్‌లో సిఐటియు జిల్లా కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. విఆర్‌ఎలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 500౦ డి ఏ విడుదల చేస్తూ జీవో నెంబర్ 40 ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే గతంలో ఇస్తున్న డిఎని 2018 నుంచి ఆపివేసి, అంతవరకు తీసుకున్న డిఎను తిరిగి విఆర్‌ఎల నుంచి రికవరీ చేసి చేసింది వైసిపి ప్రభుత్వమన్నారు. రికవరీ చేసిన డబ్బులను తిరిగి ఇవ్వలేదన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. విఆర్‌ఎలకు కనీస వేతనం అమలు చేయాలని, నామి నీలుగా పని చేస్తున్న వారిని విఆర్‌ఏలకు గుర్తించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న, రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేకపోవడం బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విఆర్‌ఎల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. విఆర్‌ఎల జిల్లా నాయకులు ఎస్‌కె జలీల్ భాషా, ఎస్.కె ఖాదర్ బాషా, ఎన్. వెంకట రమణయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

కందుకూరు టిడిపి అభ్యర్థిత్వంపై

అభిప్రాయ సేకరణ

ఒక్కొక్కరితో రహస్యంగా మాట్లాడిన అధిష్టానం దూతలు

కందుకూరు :కందుకూరులోని టిడిపి కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జులతో సమీక్ష సమావేశం శనివారం జరిగింది. మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు , ఎంఎల్‌సి పరుచూరి అశోక్ బాబు , నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు, మాజీ శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమకుమారి పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా కందుకూరు టిడిపి కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులకు దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు, నాయకులు టిడిపి బలోపేతానికి కృషి చేసి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. నాయకులందరూ ఐక్యంగా పని చేసి టిడిపిని విజయతీరాలకు చేర్చే భాద్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలి అన్నారు. అనంతరం పార్టీ కార్యక్రమాలపై మండలాల వారీగా సమీక్షించి పలు సూచనలు చేశారువచ్చిన నాయకులతో కందుకూరులో పార్టీ కార్యక్రమాల గురించి అడిగారు. రాజేష్, కోటపాటి జనార్ధన రావు గురించి అడిగారు. నాయకులంతా ఇంటూరి నాగేశ్వరరావుకు అనుకూలంగా చెప్పారని తెలిసింది. త్వరగా కందు కూరు అభ్యర్థిని ప్రకటించాలని కోరారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, వేముల గోపాలరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బొల్లినేని నాగేశ్వరరావు, బొద్దులూరి కొండలరావు, గొంది నర్సింగరావు, చిలకపాటి మధు, వడ్డేళ్ల రవిచంద్ర, ఉమ్మనేని సుబ్బారావు, ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, పోల్బోయిన శ్రీను, బెల్లం కష్ణమోహన్, సుదర్శి శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నక్కా అనంద బాబు

'నారాయణ'లో అత్యవసర శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నారాయణ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నిర్వహించిన అత్యవసర శస్త్ర చికిత్స విజయవంతమైందని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.హరిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నారాయణ వైద్యశాల ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ రాచూరు శ్రీలక్ష్మి మాట్లాడుతూ నగరానికి చెందిన పి. మహేష్ రెడ్డి (28) భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారన్నారు. రంపపు మిషన్‌లో ప్రమాదవశాత్తు ఎడమ చేతికి, ఎడమ కాలికి తీవ్ర గాయం అయ్యి అధిక రక్తస్రావంతో వైద్యచికిత్సల నిమిత్తం నారాయణ వైద్యశాల అత్యవసర విభాగానికి తీసుకొచ్చారన్నారు. పరీక్షలు నిర్వహించగా ప్రమాదంలో అతని చేతి వేళ్లు, కాలి వేళ్లకు సంబందించిన రక్తనాళాలు, నరాలు తెగిపోయినట్లు గుర్తించామన్నారు. అత్యవసర శస్త్ర చికిత్సలు నిర్వహించి తెగిన నరాలను అతికించి రక్త సరఫరా పునరుద్ధరించే ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామన్నారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడారు. మత్తు వైద్య నిపుణులు డాక్టరు ప్రభావతి , డాక్టరు రవీంద్రరెడ్డి , ఎజీఎం శేఖర్ రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

పోనంటే పోను..!

కందుకూరు సీటుపై తేల్చి చెప్పిన 'బుర్రా' - మహీధర్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు అయ్యే అవకాశాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి తాను దిగే సమస్య లేదని కనిగిరి ఎంఎల్‌ఎ బుర్రా మధుసూదన్ యాదవ్ వైసిపి అధిష్టానానికి తేల్చి చెప్పినట్లు తెలిసింది. పార్టీ అధిష్టానానికి తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పిన బుర్రా శుక్రవారం బెంగళూరు వెళ్లిపోయారు. బుర్రా మధుసూదన యాదవ్ ప్రధాన వ్యాపార కార్యకలాపాలు అన్ని బెంగళూరు కేంద్రంగానే సాగుతున్నాయి. కనిగిరి నియోజకవర్గనికి వారం కిందట దద్దాల నారాయణ యాదవ్ ను పార్టీ ఇన్‌ఛార్జిగా నియమించిన అధిష్టానం బుర్రా మధుసూదన యాదవ్‌ను కందుకూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కోరింది. కందుకూరు ప్రస్తుత ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి బదులు యాదవ సామాజిక వర్గానికి చెందిన బుర్రాను బరిలోకి దించాలని అధిష్టానం యోచించింది. వారంరోజులకి పైగా ఈ విషయంపై బుర్రాకు నచ్చజెప్పడానికి చర్చలు సాగాయి. ఇన్నాళ్లుగా తనకు కందుకూరు వెళ్లడానికి ఇష్టం లేదని చెబుతున్న బుర్రా మధుసూదన యాదవ్ ఇప్పుడు నేరుగా కందుకూరుకి వెళ్లనని స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గంలో మళ్లీ పోటీ చేసే అవకాశం అధిష్టానం ఇవ్వకపోయినప్పటికీ తనకు బాధ ఏమీ లేదని బుర్రా మధుసూదన్ యాదవ్ చెప్పినట్లు తెలిసింది. కందుకూరుకి పోను ఒంటే అంటే పోనని బుర్రా తేల్చి చెప్పడంతో యాదవ సామాజిక వర్గానికి చెందిన బొట్ల రామారావు వంటి వారు కందుకూరు నియో జకవర్గం సీటు కోసం ప్రయ త్నాలు ప్రారం భించారు.అయితే అధిష్టానం పరపతి, పలుకుబడి పెద్దగా లేని బొట్ల రామారావు వంటి వారిని ఎన్నికల బరిలోకి దించడానికి సుముఖంగా లేదని తెలిసింది. తిరిగి మాను గుంట మహీధర్ రెడ్డిని కందుకూరు నియోజ కవర్గంలో ఎన్నికల బరి నుంచి పోటీకి దింపాలని అధిష్టానం భావిస్తుందని విని పిస్తోంది. నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు నుంచి మళ్లీ మహీధర్ రెడ్డిని ఎన్నికల బరిలోకి దించి తీరాలని పార్టీ అధిష్టానానికి గట్టిగా నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోనే కందుకూరు నియోజకవర్గం ఉంది.



బుర్రా మధుసూదన్‌రావు ఎంఎల్‌ఎ

నేడు రామకోటయ్య వర్ధంతి

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఎం సీనియర్ నాయకులు, కందుకూరు డివిజన్ సిఐటియు నిర్మాత వల్లూరి రామకోటయ్య వర్ధంతి సభ ఈనెల 4వ తేదీన ఆదివారం సాయంత్రం 4 గంటలకు కందుకూరు సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని ఒక కార్యదర్శి ఎస్ఎ గౌస్ ప్రకటనలో తెలిపారు. పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

హత్యకేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-సంగం

మండలంలోని తలుపురుపాడు గ్రామంలో మస్తాన్‌బీ అనే వృద్ధురాలి హత్య కేసులో నిందితుడిగా ఉన్న అన్వర్ బాషాను శనివారం సంగం పోలీసులు అరెస్ట్ చేశారు. సంగం సర్కిల్ కార్యాలయంలో డిఎస్‌పి కోటారెడ్డి కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. నిందితుడు అన్వర్ బాషా బంగారు నగలు కోసం వృద్ధురాలు మస్తాన్‌బీని గొంతు నులిమి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సంగం పోలీసులు బుచ్చిరెడ్డిపాలెం బస్టాండ్‌లో అనుమానాస్పదంగా ఉన్న నిందితుడు అన్వర్ బాషాను అరెస్ట్ చేశారని తెలిపారు. అతని వద్ద నుండి ఎనిమిది సవర్ల బంగారం స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల అన్వర్ బాషా పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరిచామని తెలిపారు. హత్య కేసు చేదించడంలో ప్రతిభ కనపరిచిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్, ఎస్‌ఐ నాగార్జునరెడ్డి, సిబ్బందిని ఆయన అభినందించారు.


వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి కోటారెడ్డి

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'క్లీన్ అండ్ గ్రీన్'

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాలతిప్ప గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విభాగంలోని ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నాగులవరం సచివాలయం, పరిసర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్, పిఒ ఎన్ వెంకటసుబ్బయ్య స్థానిక వైసిపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాగులవరం గ్రామంలో మొలిచిన పిచ్చి చెట్లను ఎన్ఎస్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తొలగించారని, సచివాలయ పరిసర ప్రాంతాల్లో మొలిచిన చెట్లను శుభ్రం చేశారని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ వారి ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ఎం.మణిరత్నం, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులున్నారు.



బాల్యవివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : ముసునూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం "ప్రియదర్శిని మహిళా మండలి" ఆధ్వర్యంలో "సేవ్ ఛాడర్డ్" ఆధ్వర్యంలో విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల నివారణపై తల్లిదండ్రుల పాత్ర, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంప్రసాద్, విశ్రాంత ఉప తహశీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, ప్రసంగిస్తూ అతి చిన్న వయస్సులోనే ఆడపిల్లలకు వివాహం జరిపించడం వలన పలు అనారోగ్య సమస్యలకు లోనై, శారీరకంగా, మానసికంగా, ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. 18సంవత్సరాలు పూర్తయినంత వరకు పెళ్లిళ్ళు చేయరాదని, కేవలం విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ సుజాత, ప్రియదర్శిని మహిళా మండలి ఛాడర్డ్ మాట్లాడుతూ మీ బిడ్డలను బాగా చదివించుకొని మంచి ఉన్నతస్థితికి ఎదుగుతారని ప్రయత్నించాలన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, జిల్లా బాలకార్మిక వ్యతిరేక సంఘ కన్వీనర్ మహమ్మద్ అబ్దుల్‌అలీం, విశ్రాంత లెక్చరర్ ఎంఎవి ప్రసాదరావు మాట్లాడుతూ 18సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం జరిపిస్తే వారిపై పోలీసు వారు కఠిన చర్యలు తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు. జాగో సంస్థ షేక్ జమీర్, క్రైమ్ టు హెల్ప్ రమేష్, గుడ్‌మెన్ బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



సులభతరంగా బోధన చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విశ్వం గురించి తరగతి గదులలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఎలా బోధించాలో గత రెండు సంవత్సరాలుగా నుంచి తయారుచేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరాలను ఆత్మకూరు ప్రముఖ డాక్టర్ జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకుడు డాక్టర్ జి.సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులతో చర్చ రూపంలో వివరించారు. జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ వారి సహకారంతో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు జరుగుతున్న బోధన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంఇఒ నజీర్ భాషా ఈ కార్యక్రమం గురించి విసదీకరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు హరికృష్ణ, గంగాధర్, లక్కు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.



ఖలీల్ ఎంపిక చారిత్రాత్మక నిర్ణయం

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరు సిటీ వైసిపి అభ్యర్థిగా ముస్లిం మైనారిటీ అయిన ఎమ్‌డి ఖలీల్ ఎంపిక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని జిల్లా ఈ వక్ఫ్‌బోర్డు ఫైరెక్టర్ గడియాల్చి యస్థాని, ఉపసర్పంచ్ ముర్తుజ హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం వారు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్‌డి ఖలీల్ డిప్యూటీ మేయర్‌కు వైసిపి తరఫున నెల్లూరు సిటీ అభ్యార్థిగా సీటు ఇప్పించడానికి కృషి చేసిన ఎంఎల్ఎ అనిల్‌కుమార్‌కు, ముస్లిముల తరఫున కృత్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పుటూరి శ్రీనివాసులు, వెంకటస్వామి దాదభాయ్, షఫీ పాల్కొన్నారు.



దర్గాలో ప్రార్ధనలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక రహమతాబాద్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ దర్గాలో శనివారం స్థానిక ముస్లిం సోదరులు నెల్లూరు సిటీ ఎంఎల్ఎ టికెట్ వైసిపి అధిష్టానం ఎమ్‌డి ఖలీల్‌అహ్మద్ (డిప్యూటీ మేయర్)కు కేటాయించడంతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా హజరత్ అమ్మవార్ల సమాధులపై పూల దుప్పట్లు గలేఫ్లు ఎక్కించి ఖలీల్ భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు పఠాన్ ఫయాజ్ అహ్మద్ "ఖలీల్ అహ్మద్" కోసం దర్గాలో ప్రత్యేక దువా చేశారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు సయ్యద్ రఫీ, పఠాన్ నదీమ్, యువకులు సయ్యద్ మునీమ్ భాష, ఫరీద్, ఖాజా నూర్, పఠాన్ నవీద్, సయ్యద్ అవేజ్, పఠాన్ సల్మాన్, పఠాన్ జవాద్, షేక్ నయీమ్, గౌస్ భాషా, తదితరులు పాల్గొన్నారు.



జెసికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : నూతనంగా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆదర్శ్ రాజేంద్రన్‌ను శనివారం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సంఘం అధ్యక్షులు పి అశోక్ కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఓ గున్నయ్య, ఈ తిరుమల రాజు, నాగేంద్ర కుమార్, పెంచలయ్య ఉన్నారు.



అగ్రికల్చర్ కళాశాలలో మేకపాటి సందర్శన

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతమ్‌రెడ్డి అగ్రికల్చర్ కళాశాలలో శనివారం ఉదయగిరి నియోజవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ప్రకాశం, కడప, కర్నూలు జిల్లాలకు ముఖద్వారంగా ఉదయగిరిలో ఉన్న మేకపాటి గౌతమ్‌రెడ్డి అగ్రికల్చర్ కాలేజీని భవిష్యత్తులో అగ్రికల్చర్ కాలేజ్, యూనివర్సిటీగా అభివృద్ధి చెందేలా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీ ప్రాంగణంలో మేకపాటి గౌతమ్ రెడ్డి స్మృతివనం ఆకర్షణీయంగా సుమారు రూ.5కోట్లతో నిర్మాణం చేపట్టబోతున్నట్టు ఆయన తెలిపారు. కళాశాల ప్రాంగణంలో స్మృతివనంతోపాటు ఉదయగిరి దుర్గం ఎకో టూరిజంగా అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ, నియోజకవర్గ కేంద్రం ఉదయగిరి టూరిస్ట్ ప్రాంతంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ కాలేజ్ డీన్ గోపాలకృష్ణ, నెల్లూరు జెడ్‌పి సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్, వైసిపి నాయకులు మట్ల లక్ష్మయ్య, రామయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

మత్తు పదార్థాలను విడనాడాలి

ప్రజాశక్తి-కావలి

మత్తు పదార్థాల నివారణతో పాటు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా, దాని నిరోధించడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని కృషి చేయాల్సిన అవసరం ఉందని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో కావలి సోషల్ రిఫార్మర్స్ ఆధ్వర్యంలో శనివారం మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మత్తు పదార్థాల నివారణ, ఆక్రమ రవాణాపై శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి నాశనమవుతాయన్నారు. ప్రస్తుతం విద్యార్థుల్లో, యువతలో మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, అలాగే విద్యార్థులతో పాటు, సాధారణ సమాజం సైతం మత్తు పదార్థాల బారిన పడటం బాధాకరమన్నారు. అడ్వకేట్ సాయిప్రసాద్ మాట్లాడుతూ యువత ప్రత్యేకించి విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా



మాట్లాడుతున్న డాక్టర్ బెజవాడ రవికుమార్

అవగాహన కల్పించడంతో పాటు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చేయాల్సిన అవసరం ఉందని, మాదక ద్రవ్యాల విక్రయం, వినియోగం లాంటివి చట్టరీత్యా నేరం అని ఇలాంటి నేరాలకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. కావలి సోషల్ రిఫార్మర్స్, ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని ఆయన కోరారు. కావలి సోషల్ రిఫార్మర్స్ సెక్రెటరీ మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ రాయపాటి మాట్లాడుతూ మత్తు వ్యసనపరులు తాను నాశనమవడమే కాకుండా వారి కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేయడం జరుగుతుందని, మత్తు నిర్మూలనకు పోలీసు శాఖ ఎన్ని చర్యలు చేపట్టినా యువత పెడదారి పట్టకుండా ఉండటం లేదన్నారు. జిల్లాలోకి మత్తు పదార్థాలు రాకుండా అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ పి వి రావ్ మాట్లాడుతూ మత్తు పానీయాలు మాదక ద్రవ్యాలపై ప్రజా ప్రతినిధులు అధికారులు ఉద్యమంగా ఉండి గ్రామాల్లో, కాలేజీలలో యువకులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని యువత చెడు మార్గంలో వెళ్లకుండా కాపాడాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రోత్సహించొద్దని ఆయన సూచించారు. కార్యక్రమంలో కావలి సోషల్ రిఫార్మర్స్ వైస్ ప్రెసిడెంట్ బాలశౌరి, నాక్ ప్రిన్సిపాల్ రవికాంత్, ఫిజికల్ డైరెక్టర్ తిరుపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో జెసి తనిఖీలు

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని గౌరవరం, ముసునూరు సచివాలయాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జిల్లాలో శుక్రవారం నుంచి హౌసింగ్ లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు. దాంతో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ఏవిధంగా జరుగుతున్నాయో అని పరిశీలించారు. ఒక రోజుకు రిజిస్ట్రేషన్లు చేయాల్సిన లక్ష్యాలు, అందుకు సంభందించిన సచివాలయాల సిబ్బంది సమయానికి వస్తున్నారా... లేదా... అని ఆరా తీశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ 10వ తేదీకి పూర్తి చేయాలని ఆయన అక్కడే ఉన్న ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ మార్కండేయ, ఎంపిడిఒ ఎ వి మోహన్ రావు, ఇఒపిఆర్‌డి మహేశ్వరీలకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ శీనానాయక్ మాట్లాడుతూ కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలో రెండు మున్సిపాలిటీలు, పది మండలాలు ఉన్నాయని తెలిపారు. 163 సచివాలయాల పరిధిలో 18వేల మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. ప్రతి మండలంలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, ఎఇ ఇలా మండల అందరూ సీనియర్ అధికారుల పర్యవేక్షణలో లక్ష్యాలు పూర్తి చేస్తామన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న జెసి ఆదర్శ్

కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా సురేష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఇందుకూరుపేట కోపరేటివ్ బ్యాంకు చైర్మన్‌గా సీనియర్ వైసిపి నాయకులు గునపాటి సురేష్ రెడ్డి నియమిస్తున్నట్లు శనివారం నియామక పత్రాన్ని కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వారి నివాసం వద్ద అందించారు. ఈ సందర్భంగా వైసిపి నేత భానునాయుడు మాట్లాడుతూ ప్రమాణస్వీకార కార్యక్రమం 5వ తేదీన నిర్వహిస్తామని తెలియజేశారు.



రూ.50వేలు వితరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్యాన్నదాత, శ్రీ సాయిబాబ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఇటీవల కాలంలో మృతి చెందిన ఐదు మంది కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.50వేలు నగదును వితరణగా అందజేశారు. 22వ వార్డు పరిధిలోని వీవర్స్ కాలనీలో యాకసిరి పోలమ్మ అనే గిరిజనురాలు పక్షవాతం బారినపడి ఇటీవలే మృతి చెందారు. ఆ కుటుంబాన్ని నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి పరామర్శించి ఆ గిరిజన కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఐదో వార్డు పరిధిలోని చింతచెట్టు సెంటర్ వద్ద నివసిస్తున్న షేక్ నజీర్ ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.10వేలు అందజేశారు. ఏడో వార్డు పరిధిలోని చాకలివీధిలో ఇటీవలే మృతి చెందిన కామేపల్లి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. 16 వార్డు పరిధిలోని షేక్ సారాంబీ ఇటీవలే మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. 19వ వార్డు పరిధిలోని షేక్ మీరావలీ ఇటీవలే మృతిచెందగా ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా 19వ వార్డు ఇన్‌ఛార్జి కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆత్మకూరు పరిధిలో మృతి చెందిన పేదలకు రూ.10వేలు ఆర్థికసాయం ముందు చేస్తూ పేదలను ఆదుకుంటున్న ఆత్మబంధువు కంచిపరమేశ్వర్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బ్రహ్మ నరసింహ రావు (ప్రసాద్ రెడ్డి), రాంరెడ్డి అశోక్ రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, మెప్మా ఆర్‌పిలు పద్మావతి, శిరీష, షేక్ మహబూబ్ జానీ, దేవసేన, ఆఫ్రిన్, హాజీర, శాంతి, వలంటీర్ బాల మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

కుట్టు మిషన్ అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ నివాసి అమరా బాల సుబ్రహ్మణ్యం మనవడు, అమరా.నాగ నిమిష్ - నాగ ఇంద్రజల దంపతుల కుమారుడు అమరా.హరిఇంద్రాంశ్ గుప్తా మొదటి పుట్టిన రోజు సందర్భంగా కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో లక్ష్మీకాంత అనే పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను అందజేశారు. అనంతరం బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎమ్‌విఎన్ ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్‌విఎన్ ప్రసాదరావు మాట్లాడుతూ దాతలకు అభినందనలు తెలియజేశారు.



ఉపాధ్యాయులు భోజనం రుచి చూడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి


ఉపాధ్యాయులు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూడాలని మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉదయగిరి బిసి కాలనీ తెలుగు పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం తయారు చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడగ్గా బాగుందని చెప్పడంతో స్వయంగా భోజనం రుచిచూసిన ఆయన సంతృప్తి చెంది భోజనం రుచి కుదిరిందా ఉందా.. ఏదో.. అని ప్రతిరోజు రుచి చూస్తూ ఉండాలని సూచించారు లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. మధ్యాహ్న భోజనానికి ముందు ప్రతి విద్యార్థి చేతులు శుభ్రంగా కడుక్కుని విధంగా తగు సూచనలు ఇచ్చి ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన టాయిలెట్ క్లీనింగ్ కెమికల్స్‌ను ప్రతిరోజు వాడుతూ కనీసం రోజుకు మూడుసార్లు ఆయినా టాయిలెట్స్ శుభ్రం చేయాలని ఆయాకు సూచించారు. ఆంగ్ల విషయంలో విద్యార్థుల సమస్యలు వారి తరగతి స్థాయి కంటే చాలా మిన్నగా ఉన్నవని ఆంగ్ల విషయ ఉపాధ్యాయులు రవీంద్ర ని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్సెని, గౌస్‌బాషా, మహమ్మద్, ప్రధానోపాధ్యాయులు షేక్.నర్గార్ పాల్గొన్నారు.


భోజనం తింటున్న ఎంఇఒ శ్రీనివాసులు

'ఆసరా' సభలో ఆకలికేకలు

- అధికారులు, నేతలపై మహిళల ఆగ్రహం

ప్రజాశక్తి-వరికుంటపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆసరా కార్యక్రమంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు ఆకలితో అలమటించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా పొదుపు సంఘాలకు రుణాలు అందజేయు దానికి శనివారం ఉదయగిరిలో సమావేశం ఏర్పాటు చేశారు. మండలం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు. ఎన్నికల సీజన్ కావడంతో వైసిపి జెండాలతో ఆలంకరించారు. నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డిని వైఎస్ఆర్ క్రాంతి పథకం ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధికారులు ఆహ్వానించారు. ఉదయం 10 గంటలకే మహిళలు వచ్చినా 12 గంటలకు రాజారెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గురించి మాట్లాడుతూ తన కుటుంబం రాజకీయంగా ఉదయగిరికి ఎంతో చేసిందని, తనను 2024 ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ నిధులతో పార్టీ సభగా మార్చేశారు. సుమారు రెండువేల మంది మహిళలు, వృద్ధులు, యువతులు ఈ సభకు హాజరయ్యారు. వీరితో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు వైసిపి నాయకులు కూడా భారీగా తరలొచ్చారు. మధ్యాహ్నం 2.15 నిమిషాల వరకు సభ నిర్వహించారు. జగన్ జపంతోనే సభ మొత్తం నడిచింది. ఇంత వరకు బాగున్నా అధికారుల నిర్లక్ష్యం, వైసిపి నేతల అత్యుత్సాహంతో మంచి నీరు, భోజనం లేకుండా ఓ వైపు ఎండ మరోవైపు ఆకలితో లబ్ధిదారులు విలవిల్లాడి పోయారు. 2వేల మంది వస్తే 500 మందికే భోజనం ప్యాకెట్లు తెప్పించారు. భోజనం అందక, ఇళ్లకు వెళ్లలేక షుగర్ పేషంట్లు, చిన్న బిడ్డల తల్లులు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. వరికుంట పాడులో హోటల్స్ కూడా ఉండవని తెలిసినా అధికారులు ఎందుకు ఇలా చేశారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, వైసిపి నేతలకు తట్టు దండకం చదివారు. మహిళలకు ఎంత సర్దిచెప్పినా కోపంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు.



కమిషనర్‌ను కలిసిన టిడిపి నాయకులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లాను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు టిడిపి రూరల్ అధ్యక్షులు సుంకర పెంచల చౌదరి, మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని అభివృద్ధి పనులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో తోడేటి వెంకటయ్య, గోరే షబ్బీర్, మస్తాన్, నజీర్, దండు ప్రవీణ్, తాటిపర్తి పెంచలయ్య, ఒంటేరు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్‌ను కలిసిన మహిళా కౌన్సిలర్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన షేక్ ఫజులుల్లాను ఆత్మకూరు మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. సమిష్టి సహకారంతో మున్సిపాలిటిని అభివృద్ధి చేసుకుందామని కౌన్సిలర్లు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన వారిలో 7వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం, 8వ వార్డు కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధిక, 9వ వార్డు కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, 11వ వార్డు కౌన్సిలర్ గుడి సంధ్య, 13వ వార్డు కౌన్సిలర్ తోకల తిరుపతమ్మలు ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ ఖాసీం ఉన్నారు.

అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అడ్డుకున్న చిలకపాడు గ్రామస్తులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిలకపాడు రెవెన్యూలోని ప్రభుత్వ భూములలో తెల్లరాయి అక్రమ తవ్వకాలను ప్రజాసంఘాల నాయకులతో కలిసి గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వ భూముల్లో ఎక్సవేటర్లతో భారీగా తెల్లరాయి అక్రమ తవ్వకాలు జరుగుతుండగా ప్రజాసంఘాల నాయకులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. కూలీలతో రాత్రింబవళ్లు భారీ యంత్రాలతో గుంతలు తవ్వించి తెల్లరాయిని వెలికి తీస్తున్నారు. తవ్విన రాయిని ఇతర రాష్ట్రాలకు తరలించి లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని, తెల్లరాయి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ సిబ్బంది చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. తవ్వకాలకు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంది కానీ ఇవేమీ అమలు కావడం లేదన్నారు. తెల్లరాయి కోసం అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో 15 చోట్ల బోర్డులు వేసి తవ్వకాలు సాగిస్తున్నారు. లీజుకు ఒకచోట తీసుకొని మరో చోట తవ్వకాలు జరిపి అక్రమ రవాణా జరుగుతుండడంతో ప్రభుత్వాదాయానికి లక్షల్లో గండి పడుతుందని స్థానికులు అంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి తెల్లరాయి అక్రమాలను ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు శ్యామలమ్మ గ్రామస్తులు డిమాండ్ చేశారు.

తహశీల్దార్ వివరణ.. ప్రభుత్వ భూముల్లో తెల్లారాయి అక్రమ తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని వెంటనే నిలుపుదల చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మళ్లీ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.


తెల్లరాయి తవ్వకాలను అడ్డుకుంటున్న గ్రామస్తుల

బ్యాడ్మింటన్‌లో క్రీడాకారుల సత్తా..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక క్రీడాసంబరం ఆడుదాం ఆంధ్రాలో ఆత్మకూరుకు చెందిన క్రీడాకారులు తమ సత్తాచాటారు. నెల్లూరుపాళెం సచివాలయం (22, 23వార్డులు) పరిధిలోని బ్యాడ్మింటన్‌కు క్రీడాకారులుగా నమోదు చేసుకున్న కె.అశోక్, సిహెచ్ కార్తికేయలు సచివాలయం, మండల స్థాయి, జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయం స్థాయిలో రెండు గేముల్లో, మండల స్థాయిలో మూడు గేముల్లో, నియోజక వర్గ స్థాయిలో మూడు గేముల్లో, జిల్లాస్థాయిలో మూడు గేముల్లో వరుసగా విజయం సాధించినట్లు, దాంతో తాము రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలియజేశారు.



క్రీడాకారులకు చెక్కును అందజేస్తున్న మంత్రి కాకాణి

ఆందోళనకు సిద్ధమవుతున్న 'ఆశా'లు

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్స్ తమ ప్రధాన సమస్యలైన కనీస వేతనం, గ్రూప్ ఇన్సూరెన్స్, సెలవులు, రిటైర్మెంట్ బెనెఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ (సిఐటియు) ఆందోళన కార్యక్రమం నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. అందులో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీ పోరాటం నిర్వహించింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ పోరాటాన్ని ముగింపుదశకు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యూహరచన చేస్తున్నారు. అందులో భాగంగా 8వ తేదీన 'చలో విజయవాడ' కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఆశాలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. గత 18 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లు అనేక సేవలందిస్తున్నప్పటికీ వేతనం కనీసం ప్రభుత్వం అందజేయడం లేదంటూ వాపోతున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న నగదు జిల్లా వైద్యశాలలకు తిరిగేందుకు ప్రయాణ ఖర్చులకే సరిపోతున్నాయని, కుటుంబ పోషణ సజావుగా సాగటం లేదంటున్నారు. ఇదిలా ఉంటే కిష్ణపట్నం పోర్టులో కంటైనర్ టర్మినల్‌ను మూసివేస్తే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ నిర్ణయాన్ని పోర్టు కార్మికులు, ఆ ప్రాంత రైతాంగం, ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. పోర్టును ఆధారంగా చేసుకొని సాగుతున్న ఎగుమతులు, దిగుమతులు, దీనికి సంబంధించిన రవాణా అంతా నిలిచిపోవడంతో దానిని ఆధారంగా చేసుకొని జీవనం సాగిస్తున్న అనేక కుటుంబాలు రోడ్డున పడనున్నాయి. కంటైనర్ టర్మినల్ మూసివేస్తున్న ప్రభుత్వం నుంచి ప్రకటనలు వస్తున్నా నేపథ్యంలో పోర్టును ఆధారంగా చేసుకొని కొనసాగుతున్న వ్యాపారాలు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అదే జరిగితే వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కార్మికులు, రైతులు ఆర్థికంగా దెబ్బతింటారన్నారు. కంటైనర్ టర్మినల్ ఆధారంగా చేసుకొని స్థాపించిన పరిశ్రమలు, ఉపాధి పొందుతున్న ఏజెంట్లు మూతపడి పోతాయని, నిరుద్యోగ సమస్య అధికమౌతుందని, ఇప్పటికే కొన్ని మూతపడ్డాయన్నారు. విఆర్ఎలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 డిఎ విడుదల చేస్తూ జిఒ నెంబర్ 40 విడుదల చేయడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో ఇస్తున్న డిఎను 2018 నుండి ఆపివేసి, అంతవరకు తీసుకున్న డిఎను తిరిగి విఆర్ఎల నుండి ఈ ప్రభుత్వం రికవరీ చేసింది. రికవరీ చేసిన డబ్బులను మళ్లీ తిరిగి అందజేయకుండా 2018 నుంచి రూ.300 డిఎ అరియర్స్ కూడా చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడాన్ని విఆర్ఎలు తప్పుపడుతున్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుండి విఆర్ఎలకు కనీస వేతనం అమలు చేయాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని విఆర్ఎలకు గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న, రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి చలనం లేకపోవడం బాధాకరమంటూ వారు వాపోతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ఉన్న విఆర్ఎల పనిభారం మాత్రం ఏ మాత్రం తగ్గలేదు. పైగా భూ సర్వే, కుల గణన సర్వే వంటి అనేక పనులలో విఆర్ఎ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న మొండి వైఖరిపై పలు ప్రభుత్వ రంగాలకు చెందిన ఉద్యోగస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఎన్నికలు సమయం దగ్గర పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రజల తీర్పు ఏ తరహాలో ఉంటుందో, ఏ రాజకీయ పార్టీలను ఆదరించి అధికారం కట్టబెట్టనున్నారో వేచి చూడాల్సి ఉంది.

వీక్షణం



మృతుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హామీని నేడు వారి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాతవెల్లంటి అరుంధతీయవాడలోని జువ్వల శీనయ్య ఇంటికి వెళ్లి 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. నెల్లూరు నగరంలో రా కదలిరా భహిరంగ సభకు హాజరై తిరుగు ప్రయాణంలో నెల్లూరు దొడ్ల డైరీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పాతవెల్లంటి గ్రామానికి చెందిన జువ్వల శీనయ్య మతి చెందడంతో శనివారం వారి కుటుంబానికి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. గాయాలపాలైన ఇద్దరికి 50వేల రూపాయలు, మరో 6 మందికి 10వేల రూపాయల లెక్కన ఆర్థిక సహాయం అందజేశారు. మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అండగా ఉంటారని బాధిత కుటుంబాలకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి భరోసా కల్పించారు.

క్రీడలను ప్రోత్సహించాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని వాటిని ప్రోత్సహిస్తే మానసిక ఉత్సాహంతో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అవకాశం ఉందని మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. 12వ డివిజన్ పెద్దచెరుకూరు గ్రామం ఎస్.టి కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పరికరాలను శనివారం ఆమె అందించారు. విద్యార్థులతో కలిసి ఆమెకొంత సమయం సరదాగా గడిపి, వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా ద్వారా క్రీడాకారులను, విద్యార్థులకు ట్యాబ్‌లను అందించి బైజ్యూస్ యాప్ ద్వారా వారి మేధస్సును పెంచుకునే విధంగా ముందుకు పోతున్నారన్నారు. నాడు నేడు ద్వారా ప్రతి పాఠశాలను అభివద్ధి చేస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న పదాన్ని నిజం చేస్తున్న ముఖ్యమంత్రి వారి స్ఫూర్తి తో ఎస్ టి కాలనీలో విద్యార్థులకు ఈ ఆట వస్తువులు అందించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రసన్నకుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బాబు, సరళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



కోటంరెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం, 23వ డివిజన్, పాత వేదాయపాలెం, దండోరా కాలనీ, కళ్యాణ్ నగర్ లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, చంద్రబాబు నాయుడు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలకు మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారానికి ప్రజలనుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు.

ఓటు నమోదుపై చైతన్యం పెంచాలి



బైక్ ర్యాలీలో పాల్గొన్న కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకొనేలా అవగాహన పెంచి ఓటర్లంతా ఓటు హక్కును సద్వినియోగ పర్చుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. రెండు భారీ ప్రచార వాహనాలను శనివారం నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణం నుంచి కమిషనర్ జెండా ఊపి ప్రారంభించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ గా వివిధ ఓటరు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. అందులో భాగంగా ప్రచార వాహనాలతో ఓటరు నమోదుపై చైతన్యం పెంచుతున్నా మన్నారు.ఇప్పటి వరకు 60 ప్రచార వాహనాలతో పాటు ఓటరు అవగా హనా క్యాంపులను నగర వ్యాప్తంగా నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్" అవార్డును గౌరవ గవర్నర్ అందించి ప్రోత్సహించిందని సంతప్తి వ్యక్తం చేశారు. కొత్త ఓటరుగా ఎన్.వి.ఎస్.పి, ఓటర్ సర్వీస్ యాప్ల ద్వారా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించా రన్నారు. సందేహాలను నివత్తి చేసుకు నేందుకు యాప్‌ను సందర్శించాలన్నారు. ఓటరు నమోదుకు, ఇతర వివరాలకు యాప్ ద్వారా ఆన్లైన్ లో సేవలు పొందగలరని సూచించారు. ఈ ర్యాలీలో సిటీ ప్లానర్ దేవీ కుమారి, ఎలక్షన్ డి.టి మాధవి, సూపర్ వైజర్లు, బిఎల్‌ఒలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి పేరుతో డ్రామాలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్


నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా నూకరాజు మదన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వదిలింది మెగా డీఎస్సీ కాదు ... దగా డీఎస్సీ అని, రాష్ట్రంలో 50,892 ఖాళీలుంటే, కేవలం 6, 100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగుల్ని వంచించడమే అని



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అన్నారు. డిఎస్‌సి పేరుతో ఎన్నికలను దష్టిలో పెట్టుకొనే జగన్ రెడ్డి కొత్త డ్రామాకు తెర తీశారని, నిరుద్యోగుల్ని మరోసారి వంచించడానికి సిఎం జగన్ సిద్ధమయ్యారని తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నాలుగన్నేళ్లు జగన్ చేసింది ఏం లేదని, కేవలం ఎన్నికలకోసం మరో నెలలో ఎన్నికలు జరగబోతుంటే, ఇప్పుడు మెగా డిఎస్‌సి అంటూ డ్రామాలు ఆడుతు న్నారని తెలిపారు.. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గీతాకృష్ణ, శ్రీ కుమార్, కటకం చైతన్య, రుపక్ పరదేశి, మణికంఠ, ఉన్నం మహేష్, ప్రసాద్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

షర్మిలపై ఎంఎల్ఎ మండిపాటు


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని దామరమడుగు రేబాల నాగమాంబాపురం, చల్లాయపాలెం అభివద్ధి పనులను ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రజలకు మేలు చేసే పదంలో వెళుతుంటే చంద్రబాబు ఓర్వలేక కాంగ్రెస్‌తో మంతనాలు జరిపి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల అన్నయినా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేయమని ప్యాకేజీ ఇచ్చుంటాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని జైలుకు పంపి మానసికంగా కృంగ తీస్తూ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిం చిన పార్టీతో కలిసిపోయి జగన్మోహన్ రెడ్డిని తిట్టడం సరికాదన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, నగర చైర్ పర్సన్ సుప్రజా, మురళి, అల్లా భక్షు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి రైతూ పంట నమోదు చేయించుకోవాలి


మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ప్రజాశక్తి-కొడవలూరు

ఈనెల 15వ తేదీలోగా ప్రతి రైతూ పంట నమోదు ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలని జిల్లా వ్యవసా య అధికారిని పి సత్యవాణి సూచిం చారు. మండలంలోని రామన్నపాలెం ఆలూరుపాడులో శనివారం ఆమె క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నమోదు జాబితాలను పరిశీలించారు. జాబితాలో నమోదు వివరాలు కచ్చితంగా ఉన్నాయా లేదా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతూ పంట నమోదుతో పాటు ఈకేవైసీ కూడా విధిగా చేయించుకోవాలన్నారు. పంట నమోదు జాబితా ఆధారంగానే పంట బీమా, పంట నష్టం, ధాన్యం కొనుగోలు, సున్నా వడ్డీ పంట రుణాలు తదితర పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల రైతులు బాధ్యత తీసుకొని వీవీఏను సంప్రదించి పంట నమోదు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. పంట నమోదుకు ఈ నెల 15వ తేదీ తుది గడువుగా పేర్కొన్నందున ఆలోపు ప్రతి రైతూ పూర్తి చేసుకోవాలని కోరారు. డిఏఓ వెంట జిల్లా వ్యవసాయ కార్యాలయం సర్వోజి ఎంఏఓ సి హెచ్ ఎస్ లక్ష్మి, వీవీఏలు ఆర్ నిహారిక, కె.వి పృథ్వీ, రైతులు ఉన్నారు.

ఖలీల్ అహ్మద్‌ను గెలిపించుకుంటాం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ఎంపి ఆదాల కార్యాలయంలో ఖలీల్ అహ్మద్‌ను సన్మానించిన ముస్లిం మైనార్టీ నేతలు తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కషిచేసిన అబ్దుల్ అజీజ్ కు టీడీపీ గొంతు కోస్తే.... మరోవైపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు ఎమ్మెల్యే స్థానం కేటాయించారని ఇది సామాజిక న్యాయమని నిదర్శనమని వైసిపి నేత కంతర్ ఆలీ పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ను వైసిపి నెల్లూరు సిటీ ఇన్‌ఛార్జిగా ప్రకటించడంతో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు ఎంపి కార్యాలయంలో శనివారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతరం ఖలీల్ అహ్మద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంతర్ ఆలీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు న్యాయం చేసే ఒకే ఒక్క పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, బారాషాహిద్ దర్గా చైర్మన్ ఇస్మాయిల్ ఖాదరి, మాజీ చైర్మన్ రజాక్, ఉమర్, రియాజ్, జాకీర్, అలీబాయి మౌలాలి, ముస్లిం, మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

నేడు జనసైనికుల సభ

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జనసైనికుల సభను ఉద్దేశించి శనివారం మీడియా సమాచారం నిర్వహించారు.ఆదివారం ఉదయం ఫిబ్రవరి 4 2024 ఆర్‌టిసి సర్కిల్‌లో గల రోటరీ క్లబ్ పక్కన కల దేవిశెట్టి స్వాములు కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుంచి జనసేన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో జనసేన పార్టీలో చేరిన ప్రముఖ పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ షేక్ జానీ బాషా నెల్లూరు విచ్చేస్తున్న సందర్భంగా జనసేన కార్యకర్తలకు జిల్లాలోని నాయకులకు పరిచయం చేస్తూ జనసైనికుల సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

5న ఉచిత హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు లోని టౌన్‌హాలు ఆవరణలో ఉచిత హోమియో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా యశోధర హోమియో క్లినిక్ ప్రారంభించి ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఈనెల 5వ తేదీన ఉదయం 8 గంటలకు నెల్లూరు బృందా వనం లోని వాసన్ ఐకేర్ ఎదురుగా యశోదర హోమియో క్లినిక్‌లో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈసందర్భంగా ఉచితంగా రోగులను పరీక్షించి, హోమియో మందులు ఇవ్వడమే కాకుండా షుగర్, బి.పి పరీక్షలు ఉచితంగా చేస్తామని, ఈఅవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, వెంకురెడ్డి, శరత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టి సురక్షితంగా గమ్యస్థానం చేరాలని ఉప రవాణా కమిషనర్ చందర్ పేర్కొన్నారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా శ్రీహరి నగర్ సెంటర్ నుంచి భక్తవత్సల నగర్ ఉప రవాణ కమిషనర్ కార్యాలయం వరకు శనివారం ద్విచక్ర వాహనదారులతో కలిసి ఆయన హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహన దారుడు విధిగా హెల్మెట్ ధరించి తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు కొర్రపాటి మురళీమోహన్, బాలమురళీకష్ణ, రాంబాబు, కార్తీక్ పవన్ కుమార్, సహాయ మోటర్ వాహన తనిఖీ అధికారులు వీర పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

